# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

గురువారం | 7 డిసెంబర్ 2023 | పేజీలు 8


### ఈ నెల తొమ్మిదవ తేదీ లోపు ఓట్ల చేర్పు, మార్పులకు

## దరఖాస్తు చేసుకోవాలి : జాయింట్ కలెక్టర్



ఈ నెల తొమ్మిదవ తేదీ లోపు ఓట్ల చేర్పు, మార్పులకు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేస్తున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తీసివేతలకు సంబంధించి ఈ నెల తొమ్మిదవ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు తెలిపారు.బుధవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం డి ఆర్ ఓ ఎన్. రాజశేఖర్‌తో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తీసివేతలకు సంబంధించి ఈ నెల 9వ లోపు ధరఖాస్తు చేసుకోవాలని, అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి 2024 జనవరి 5న ఓటర్ల జాబితా విడుదల చేయడం

మిగతా 2 లో

# ఘనంగా హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం

### - పోలీసులకు దీటుగా హెూంగార్డ్స్ విధులు

### - హెూంగార్డ్స్ సంక్షేమానికి కృషి చేస్తా : జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి

**విధులలో నైపుణ్యత పెంచుకోని, పోలీసుల కు దీటుగా విధులు నిర్వహిస్తున్న హెూంగా ర్డులకు అభినందనీ యమని జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి తెలిపారు. హెూంగార్డు సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు. 61వ హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పోలీస్ మైదానంలోని సాయుధ దళం కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి పాల్గొని మాట్లాడారు. పోలీస్ శాఖలో ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా నిశ్వార్థంగా సేవ చేస్తున్న మీకు నా జోహార్లు అని తెలిపారు. పోలీసు సిబ్బందితో పోలిస్తే మీకు సౌకర్యాలు ఎన్ని తక్కువ ఉన్నా కూడా కొన్ని సందర్భాల్లో వారి కంటే ఎక్కువ సేవ చేస్తున్నా రన్నారు.**

**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** విధులలో నైపుణ్యత పెంచుకోని, పోలీసులకు దీటుగా విధులు నిర్వహిస్తున్న హెూంగా ర్డులకు అభినందనీ యమని జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి తెలిపారు. హెూంగార్డు సంక్షేమాని కి తన వంతు కృషి చేస్తానని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు. 61వ హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పోలీస్ మైదానంలోని సాయుధ దళం కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి పాల్గొని మాట్లాడారు. పోలీస్ శాఖలో ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా నిశ్వార్థంగా సేవ చేస్తున్న మీకు నా జోహార్లు అని తెలిపారు. పోలీసు సిబ్బందితో పోలిస్తే మీకు సౌకర్యాలు ఎన్ని తక్కువ ఉన్నా కూడా కొన్ని సందర్భాల్లో వారి కంటే ఎక్కువ సేవ చేస్తున్నారన్నారు. ఈ విషయంలో జిల్లా పోలీస్ శాఖ తరపున అభినందనలు తెలిపారు. ఇతర జిల్లాలతో పోలిస్తే జిల్లాలో పని భారం అధికంగానే ఉంటుంది, ఇక్కడ పండగలు, ట్రాఫిక్ డ్యూటీలు, వివిఐపి బందోబస్తులు, బ్రహ్మోత్సవాలు ఇలా పలు రకాలుగా విధులు నిర్వర్తించాల్సి వస్తుందిన్నారు. సిబ్బంది కొరత ఉండడంవల్ల వారితో సమానంగా విధులను కూడా నిర్వహిస్తున్నారని చెప్పారు. విధి నిర్వహణలో ఎన్ని ఒడిదుడుకులు ఉన్నా కూడా ఎక్కడ కూడా రాజీ పడకుండా విధులు నిర్వహిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 1962 చైనాతో యుద్ధం తర్వాత జనరల్ కరియప్ప సేవా దళాలుగా, ఇన్ఫార్మర్ వ్యవస్థగా ఉన్నటువంటి దళాలని, కేంద్రీకృతం చేసి దేశమంతటా హెూంగార్డ్స్ అనే వ్యవస్థను ఎర్పాటు చేసి పోలీస్ డిపార్ట్మెంట్లో వారి సేవలను వినియోగించుకోవాలనే ఉద్దేశంతో హెూంగార్డ్స్ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. మొట్టమొదటగా మన రాష్ట్రంలో విజయవాడలో



ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి

ఈ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా లో సుమారు 820 మంది హెూంగార్డ్స్ వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్నారు. చాలామంది హెూంగార్డుగా చేరిన వెంటనే మాకు ఇదే చాలు అని ఉండిపోతున్నారన్నారు. అలాకాకుండా మీ పనితనాన్ని అభివృద్ధి చేసుకొని, ఇంకా అభివృద్ధి చెందాలని కోరారు. హెూంగార్డుల సంక్షేమం కొరకు ప్రభుత్వం, డీజీపీ, అనేక పథకాలను ప్రవేశపెట్టారు. ఇందులో భాగంగా మహిళా హెూంగార్డ్స్ కు

మిగతా 2 లో

అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించిన

## మహానేత డా.బి.ఆర్ అంబేద్కర్

### ఎమ్మెల్యే ఎన్.వెంకటే గౌడ



**పలమనేరు మేజర్ న్యూస్**

అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించిన మహానేత భారత రత్న డా.బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే ఎన్.వెంకటే గౌడ పేర్కొన్నారు.బుధవారం పట్టణంలో మహామేధావి భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జెడ్పి చైర్మన్ శ్రీనివాసులు తో కలిసి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారత రాజ్యాంగానికి ప్రాణం పోసిన మహామేధావి డా.బి.ఆర్ అంబేద్కర్ అని బడుగు బలహీన వర్గాలకు,పీడిత ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం తప్పించిన వ్యక్తి అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ చాముండేశ్వరి సుధాకర్,వైసిపి పట్టణ కన్వీనర్ ఎస్ కె ఎస్ జాఫర్,నాయకులు మురళీకృష్ణ,ప్రహ్లద,రమేష్ రెడ్డి,బాగారెడ్డి,చెంగారెడ్డి పవన్ కుమార్,కిరణ్ కుమార్ తదితరులు పాల్గున్నారు

## ప్రజా ప్రతినిధులపై కేసు కొట్టివేత



వివరాలు 13లో

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను పుత్తూరు పట్టణం మరియు రూరల్ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తూరు పట్టణంలోని నగరం రోడ్డు కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి డిప్యూటీ సీఎం నారాయణస్వామి సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆ పార్టీ నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే పుత్తూరు పురపాలక సంఘంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ హరి కమిషనర్ లు పూలమాలవేసి నివాళులర్పించారు. వీరితోపాటు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.



పునరుద్ధరణ పనులు పరవేక్షిస్తున్న ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కె.సంతోష రావు

## యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ సరఫరా

### - ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కె.సంతోష రావు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** భారీ వర్షాల కారణంగా నెల్లూరు జిల్లాలో అతలాకుతలమైన విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు అధికారులు, సిబ్బంది నిర్విరామంగా కృషి చేస్తున్నట్లు ఎపిఎస్ పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు సిఎండి సంతోష రావు గత రెండు రోజులుగా నెల్లూరు జిల్లాలోనే వుంటూ అధికారులు, సిబ్బందితో మమేకమై నీటి ప్రవాహాన్ని సైతం లెక్కచేయకుండా పలు వరద ప్రాంతాల్లో కలియతిరుగుతూ అధికారులు, సిబ్బందికి సూచనలిస్తున్నారు. వీలైనంత తక్కువ సమయంలో సరఫరాను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలు కొనసాగుతున్న ప్రాంతాల్లో కూడా స్థానిక అధికారులు, సిబ్బందితోపాటు కర్నూలు, అనంతపురం, కడప సర్కిళ్ళ నుంచి విచ్చేసిన అధికారులు, సిబ్బంది రేయింబవళ్ళు పని చేస్తున్నారని తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన ప్రాంతాల్లో సరఫరా పునరుద్ధరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ పనులకోసం అవసరమైన మెటీరియల్ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. వరద ఉధృతి ఎక్కువగా వున్న ప్రాంతాల్లో సరఫరా పునరుద్ధరణ పనులకు ఆటంకం ఏర్పడుతోందని వివరించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గృహ, తాగునీటి సరఫరా కోసం అవసరమైన విద్యుత్ సర్వీసులను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించేందుకు చర్యలు

మిగతా 2 లో

## యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ సరఫరా

చేపట్టామన్నారు. భారీ వర్షాలతో సబ్-స్టేషన్లు నీట మునగడం, విద్యుత్ స్తంభాలు, లైన్లు నేలకూలడం, పలుచోట్ల వంతెనలు కూలిపోవడంతో శాశ్వత ప్రాదిపదికన విద్యుత్తు మరమ్మతు పనులను చేపట్టేందుకు అవకాశంలేని ప్రాంతాల్లో కేబుళ్ళను ఏర్పాటు చేయడం ద్వారా తాత్కాలికంగా విద్యుత్తును సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. నీటి ప్రవాహం తగ్గిన తర్వాత శాశ్వత ప్రాతిపదికన మరమ్మతు పనులను పూర్తి చేస్తామని తెలియజేశారు. సంస్థ పరిధిలో 33కెవి సబ్ స్టేషన్లు, 33కెవి, 11కెవి ఫీడర్లు, విద్యుత్ స్తంభాలు, 33కెవి, 11కెవి, ఎల్ టి లైన్లు, పవర్ ట్రాన్స్ఫార్మర్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతినడం ద్వారా ఆది, సోమవారాల్లో 11.53 లక్షల విద్యుత్ సర్వీసులు, 1.65 లక్షల వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు సరఫరాలో అంతరాయం ఏర్పడిందన్నారు. సరఫరాలో అంతరాయం ఏర్పడిన సర్వీసుల్లో బుధవారం సాయంత్రానికి 11.27 లక్షల విద్యుత్ సర్వీసులు, 42 వేల వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు సరఫరాను పునరుద్ధరించామన్నారు. విద్యుత్ అంతరాయం ఏర్పడిన నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని 7 పట్టణాలకూ, 1132 గ్రామాలకు బుధవారం సాయంత్రానికి సరఫరాను పునరుద్ధరించామని తెలిపారు. మిగిలిన సర్వీసులకు కూడా గురువారం ఉదయానికల్లా సరఫరా

**మొదటి పేజీ తరువాయి**

పునరుద్ధరణ పనులను పూర్తి చేస్తామని వివరించారు. విద్యుత్ సమస్యలపై వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్లు:1912 లేదా 1800425155333 కాల్ చేయవచ్చని, అదేవిధంగా సంస్థ వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చని సూచించారు.

## ఘనంగా హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం

మూడు నెలలు ప్రసూతి సెలవు మంజూరు చేయడం జరిగిందిన్నారు. పెళ్లి సమయంలో ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం, వేతనంతో కూడిన రెండు రోజులు సెలవు లను కుడా మంజూరు చేస్తున్నామని తెలిపారు. యాక్సిస్ బ్యాంకు ద్వారా 3 లక్షల రూపాయలు వాయిదా పద్ధతిలో చెల్లించే రుణ సదుపాయం కల్పించామని చెప్పారు. అలాగే దురదృష్టవశాత్తు ఎవరైనా మరణిస్తే యాక్సిడెంట్ సెంట్రల్ వెల్ఫేర్ ఫండ్ కింద 20 వేలు, ఐదు లక్షలు ఎక్స్ గ్రేసియా, విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షలు ఇస్తామన్నారు. ఎవరైనా మీ తోటి సిబ్బంది ఏదైనా ప్రమాదానికి గురైనప్పుడు వాళ్లకు రావాల్సిన అన్ని సదుపాయాలు వచ్చే విధంగా తోటి సిబ్బంది, అధికారులు పూనుకోవాలని కోరారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన హెూంగార్డులకు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. పోలీస్ శాఖ చేపట్టిన అన్ని సంక్షేమ కార్యక్రమాలలో పోలీసులతో సమానంగా తమకు కల్పించి సమున్నత స్థానం కల్పిస్తున్న జిల్లా ఎస్పీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకటరావు, సాయుధ దళం లక్ష్మీనారాయణ రెడ్డి, డీఎస్పీలు హెూమ్ గార్డ్స్ చిరంజీవి, తిరుపతి సురేంద్ర రెడ్డి, డి.ఎస్.డబ్ల్యూ చంద్రశేఖర్, సీఐలు యూనివర్సిటీ మురళీమోహన్, అలిపిరి అబ్బన్న, ఆర్ఐ లు శ్రీనివాసులు హెూంగార్డ్స్, నాగభూషణం, పోలీసు ఉద్యోగ సంఘం నాయకులు సోమశేఖర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

### ఈ నెల తొమ్మిదవ తేదీ లోపు ఓట్ల చేర్పు, మార్పులకు

## దరఖాస్తు చేసుకోవాలి : జాయింట్ కలెక్టర్

జరుగుతుందని తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే వారు తమ పూర్తి సమాచారం ఇవ్వాలన్నారు. బిఎల్ఓ లు గత రెండు రోజులు పాటు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని, క్షేత్రస్థాయిలో పరిశీలన కాల పరిమితి లోపల జరుగుతుందని అన్నారు. పూర్తి సమాచారం లేకపోతే పరిశీలన కష్టం అవుతుందని అటువంటి క్లైములు అపరిష్కృతంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు.ఈ సమావేశంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధి పరదేశి, సిపిఎం ప్రతినిధి గంగరాజు, బిజెపి ప్రతినిధి అట్లూరి శ్రీనివాసులు, వైఎస్ఆర్సిపి ప్రతినిధి ఉదయకుమార్, టిడిపి ప్రతినిధి ప్రభుతేజలు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులపై కేసు కొట్టివేత

**తిరుపతి కార్పొరేషన్, మేజర్న్యూస్:** తిరుపతి విమానాశ్రయ అధికారిపై దాడి కేసులో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిల%శ్రీ%పై ఉన్న ఓ కేసును కొట్టివేస్తూ అమరావతిలోని ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టు బుధవారం తీర్పు వెలువరించింది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తిరుపతి విమానాశ్రయం అధికారులపై దాడి చేశారంటూ రాజంపేట



ఎంపీ మిథున్ రెడ్డి, ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి లపై అప్పటి ఉమ్మడి చిత్తూరు జిల్లా ఏర్పేడు పోలీస్ స్టేషన్ లో 2015 లో కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి 8 సంవత్సరాల పాటు ఈ కేసు విషయమై వీరు కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసు అమరావతి ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టులో బుధవారం విచారణకు రాగా కేసుకు సంబంధించి ఆరోపణలు రుజువు కాలేదు. దీంతో కోర్టు కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. ప్రజా ప్రతినిధుల తరపున న్యాయవాదులు మధుకర్ బాబు, సురేష్, కోటిరెడ్డి వాదనలు వినిపించారు.

## ఐరాలలో ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధింతి వేడుకలు

**ఐరాల,(మేజర్ న్యూస్) :** భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ 67 వ వర్ధంతి సంధర్బంగా ఐరాల మండల కేంద్రం లో ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మండల దళిత నాయకులు ఘన నవాళులర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సురేంద్ర బాబు,జిల్లా ఇంచర్చ్ సిదయ్య మూర్తి, విశ్వనాధం,ఐరాల మండల అధ్యక్షులు వెంకటస్వామి,జిల్లా బీఎస్పీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ వినోద్ కుమార్,యువ నాయకులు సోము, చంద్రబాబు ,హరి,కిరణ్, మహేష్, జాన్ తదితరులు పాల్గన్నారు



## ప్రపంచానికి ఆదర్శం అంబేడ్కర్ : టీటీడీ చైర్మన్ భూమన

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్** ప్రపంచ మానవ చరిత్రలోనే గొప్ప విలువగలు కలిగిన మహెూన్నత వ్యక్తి, పోరాట యోధుడు, విజ్ఞాని డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ ప్రపంచానికే ఆదర్శమూర్తి అని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి కొనియాడారు. రాజ్యాంగ శిల్పి డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం ఆర్టీసీ బస్టాండ్ వద్దనున్న అంబేడ్కర్



విగ్రహానికి టీటీడీ చైర్మన్ పుష్పాంజలి ఘటించి మన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అణగారిన ప్రజల వాస్తవ స్థితిగతులను గుర్తించి వాటి పరిష్కారంలో ప్రపంచానికే ఓ దిక్సూచిగా నిలిచిన మహాపురుషుడు అంబేడ్కర్ను స్మరించుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. తరతరాలుగా దోపిడీకి గురవుతున్న పేద, దళిత, బడుగు, బలహీనవర్గాల వారికి అండగా, దండగా అంబేడ్కర్ నిలిచి ప్రజల గుండెల్లో బీఆర్ అంబేడ్కర్ చిరస్మరణీయుడుగా నిలిచారన్నారు. పీడిత ప్రజల కోసం పోరాడేవారికి అంబేడ్కర్ ఓ కరదీపిక అని పేర్కొన్నారు. వాళ్లూ వీళ్లూ అని తేడా లేకుండా ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ నామ జపం చేయాల్సినంతగా అంబేడ్కర్ ఆదర్శంగా నిలిచారన్నారు. అంబేడ్కర్ పేరు స్మరించకపోతే ఎదురయ్యే ప్రమాదాన్ని గుర్తించి దుర్మార్గులు సైతం అంబేడ్కర్ ఆశయాలను సాధిస్తామంటూ డొంకతిరుగుడు మాటలు మాట్లాడే పరిస్థితి నేడు తలెత్తిందన్నారు. అయితే అంబేడ్కర్ మాత్రం ఎన్నటికీ పేద, పీడిత, అణగారిన వర్గాల పక్షపాతి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, టీటీడీ చైర్మన్ భూమనతో పాటు కార్పొరేటర్లు కోటూరు ఆంజనేయులు, బి.అనిల్, నల్లానిబాబు, తలారి రాజేంద్ర, ఆరే.అజయ్ కుమార్, అంబేడ్కర్ కృష్ణ, దేవానందం, కుమార్, మధుబాల, తాళ్లూరు ప్రసాద్, శాంతారెడ్డి, గీతా యాదవ్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ఎస్టీవీ నగర్ అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ప్రభాకర్, సత్యనారాయణ, దాము, రవిరాజు, తంగవేల్, మల్యాద్రి అంబేడ్కర్ కి నివాళులు అర్పించారు. అలాగే ఎస్బీఐ అలాగే ఎస్బిఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సునీల్, జిల్లా అధ్యక్షుడు రవీంద్ర నాయక్, టి.బాబు, శ్రీరాములు, నాయక్ పాల్గొని అంబేడ్కర్ కి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ కి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## గంగమ్మ సేవలో- ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం ఏడు గంగమ్మ జాతర సందర్భంగా కోత్తపేట కోనేరు వద్ద ఉన్న గంగమ్మను రష్ హాస్పిటల్ అధినేత ఉమ్మడి చిత్తూరు ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అమ్మవారిని దర్శించుకునీ అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ ప్రజలకు అమ్మవారి చల్లని దీవెనలు ఆశీర్వాదాలు కలగాలని అమ్మవారిని కోరుకున్నారు.మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు,రత్నం రెడ్డి,కంటా ఉదయ్, మల్లెంబాకం మునికృష్ణ రెడ్డి,కొల్లూరు హరి, తదితరులు పాల్గొన్నారు.



ఏడు గంగమ్మలు జాతరలో ఎమ్మెల్సీ సుబ్రహ్మణ్యం

## అంబేద్కర్ కు నివాళులు అర్పించిన విశ్రాంత ఉద్యోగులు

**రేణిగుంట మేజర్ న్యూస్:** భారతదేశ రాజ్యాంగ సృష్టి కర్త డాక్టర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా రేణిగుంటలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన విశ్రాంత ఉద్యోగులు. బుధవారం చేపట్టిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం,దళిత సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. రేణిగుంటలోని విశ్రాంతి ఉద్యోగులు (సీనియర్ సిటిజన్స్) జోహార్



అంబేద్కర్ అంటూ నినాదాలు చేస్తూ అంబేద్కర్ని స్మరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఏ ఒక్క జాతికి చెందిన వ్యక్తి కాదని అన్నారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే నేడు బడుగు బలహీన వర్గాలు,వెనుకబడిన తరగతులు మైనారిటీలు హిందీ వర్గాల ప్రజలు ఒక ఉన్నత స్థానంలో ఉన్నారని పేర్కొన్నారు.భారతదేశంలోని ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో రేణిగుంట సర్పంచ్ నగేషం,మండల కోఆప్షన్ సభ్యుడు అసన్ సాహెబ్,ఆషా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు,రైల్వే పెన్షన్ అసోసియేషన్ నాయకులు జయంత్ కుమార్,జాన్ బాబు,మదిన,షరీఫ్,చెంచు రెడ్డి,తిమ్మారెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

## - మండల కేంద్రంలోని అవుట్ పోస్టును పునః ప్రారంభిస్తాం : ఎస్ఐ వి సుమన్



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్కు అనుసంధానంగా ఉన్న శాంతిపురం మండల కేంద్రంలోని అవుట్ పోస్టును పునః ప్రారంభిస్తామని ఎస్సై వి సుమన్ తెలిపారు. రాళ్లబూదుగూరు ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వి సుమన్‌కు మీడియా బృందం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ మండలంలోని సమస్యలపై పాత్రికేయులను అడిగి తెలుసుకున్నారు. తొలుత భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా ఆయన కు రాళ్ళబూదుగూరు పోలీసు సిబ్బందితో కలిసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ తను ప్రతి ఒక్కరితో సత్సంబంధాలు పెంచుకోవడం కోసం వ్యక్తిగతంగా పరిచయం చేసుకుంటున్నట్లు తెలిపారు. మండలంలో పోలీస్ శాఖ నియమ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఫ్రెండ్లీ పోలీస్ తరహాలో తొలుత ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందన్నారు. మద్యం తాగి డ్రైవింగ్ చేయడం త్రిబుల్ రైడింగ్, రికార్డు లేని, లైసెన్స్ లేకుండా వాహనాలను నడుపుతున్న మైనర్ యువకులపై దృష్టి సారించనున్నామని తెలిపారు. అలాగే అసాంఘిక కార్యకలాపాలక పాల్పడుతున్న వారిపై కూడా తీవ్రమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. మండల కేంద్రంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. సైబర్ క్రైమ్ దొంగతనాలు లాంటి వాటిపై పలు పాఠశాలలు, కళాశాలలలో విద్యార్థులకు చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మండల పరిధిలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని కూడా ప్రారంభించనున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు. మండలం లోని ప్రతి గ్రామంలో ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోనున్నట్లు ఎస్సై వి సుమన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాళ్ళబుదుగూరు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్డప్ప మృతదేహానికి థామస్ నివాళి



రెడ్డప్ప మృతదేహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ థామస్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని మొండి వెంగనపల్లి పంచాయతీ బండమీద ఇండ్లు గ్రామానికి చెందిన రెడ్డప్ప అనారోగ్యంతో మృతి చెందాడు. మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ థామస్ బుధవారం గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, టిడిపి నాయకులు ముని చంద్రారెడ్డి, పోటుగారి గంగయ్య, వరప్రసాద్, రజనీకాంత్, వర్మ తదితరులు పాల్గొన్నారు

## వర్షాలకు దెబ్బతిన్న గృహాలను పరిశీలించిన ఎంపీపీ



**కార్వేటి నగరం (మేజర్ న్యూస్) :** కార్వేటినగరం మేజర్ పంచాయతీ బాలగుంట సమీపంలో ఉన్న నివాసముండు రోశయ్య వారి పెంకుటిల్లు వర్షం కారణంగా పడిపోవడం జరిగినది, ఆ విషయం తెలిసిన వెంటనే ఎంపీపీ లతా బాలాజీ గారు, వీఆర్వో బాలు , ఎమ్మార్వో తక్షణమే సమాచారం అందించడం జరిగినది, ప్రభుత్వ నుండి నష్టపరిహారం అందాల చూడాలని తెలిపారు.

## తుఫాను బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

సాయి నగర్ పంచాయతీలో తుఫాను ప్రభావిత ప్రాంతాల బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. బుధవారం ప్రభావిత ప్రాంతాలను తుడ చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పర్యవేక్షించి కూలిన చెట్లు, తెగిన విద్యుత్ లైన్లు, వర్షపు నీటితో ముంపునకు గురైన రహదారులు, దెబ్బతిన్న ఇల్లు తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తుపానుతో నిరాశ్రయులైన జయనగర్ ప్రాంతంలోని కుటుంబాలకు తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సర్పంచ్ రమణతో కలిసి బియ్యం, కూరగాయలు, పప్పులు, నూనెలతో కూడిన నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ అవసరమొచ్చినా తానున్నానంటూ భరోసా కల్పించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన ప్రజలకు ఆవాస యోగ్యంగా పరిసరాలను శుభ్రపరచాలని పంచాయతీ అధికారులకు సూచించారు. విద్యుత్ లైన్లు పునరుద్ధరించడం, నేలకొరిగిన చెట్లను తొలగించడం వంటి చర్యలు శరవేగంగా చేపట్టాలని ఆదేశించారు. మోహిత్ రెడ్డి వెంట పార్టీ డివిజన్ అధ్యక్షులు లోకనాథరెడ్డి, పంచాయతీ సర్పంచ్ డి.వి.రమణ, ఉపసర్పంచ్ సోమశేఖర్ రెడ్డి, లింగేశ్వర్ నగర్ సర్పంచ్ కోటేశ్వరరావు, ఉపసర్పంచ్ సేతుమదవ్ ఉన్నారు.



## కే స్రవంతికి డాక్టర్ ప్రదానం



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని అప్లైడ్ మాథెమాటిక్స్ విభాగంలో కె.స్రవంతికి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు విశ్వవిద్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం శివ పార్వతి పరిరక్షణలో ఏ స్టడీ ఆన్ సం డామినేషన్ పారామీటర్స్ అండ్ టోపోలోజికల్ ఇండిసెస్ ఆఫ్ గ్రాఫ్, మోలిక్యూలర్ గ్రాఫ్స్" అనే అంశంపై సమర్పించిన సిద్ధాంత వ్యాసానికి గాను డాక్టర్ ప్రదానం చేసినట్లు విశ్వవిద్యాలయ ఆ విభాగం వెల్లడించారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండు ఆవరణలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ ఇబ్రహీం ఖాన్ చేతుల మీదుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యావేత్త డాక్టర్ రఘునాథ్ మాట్లాడుతూ దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీ ల అభివృద్ధికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎనలేని కృషి చేశారన్నారు. ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతాయుతంగా ఆలోచించి అంబేద్కర్ ఆలోచనలో నడుచుకున్నప్పుడే హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం సాధ్యమవుతుందని తెలియజేశారు. రాజ్యాంగాన్ని రచించి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇబ్రహీం ఖాన్, ప్రజా సంఘాల నాయకులు బంగారు నారాయణ స్వామి, వల్లిపాగు ధనంజయ, మల్లేపల్లి వెంకటేష్, సూరేషా, ఒబులేష్, మీనాక్షి, రమణయ్య, సుభాష్, మునికృష్ణ ఆచ్చారి, చంద్రశేఖర్ ఆచ్చారి, హరి ప్రసాద్, కరీముల్లా, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో అంబేద్కర్ వర్ధంతి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు, ఈ సందర్భంగా అంబేద్కర్ చేసిన సేవలను వివిధ పార్టీలు నాయకులు కొనియాడారు, శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ, సిపిఐ, సిపిఎం, జనసేన, తెలుగుదేశం దళిత సంఘాలు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. బి.ఆర్.అంబేద్కర్ కి నివాళులు - జనసేన ఇంఛార్జి వినుత కోటా బి.ఆర్.అంబేద్కర్ 67 వవర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జి వినుత కోటా నాయకులు, వీరమహిళలు , జన సైనికులతో కలిసి ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ కన్న కలలు నెరవేరాలంటే , నిజమైన రాజ్యాంగ విలువలు పరిరక్షించాలంటే జనసేన పార్టీ అధికారంలోకి వస్తేనే సాకారం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట గణేష్, పేట చంద్ర శేఖర్, పేట చిరంజీవి, గురవయ్య, రాజేష్, సురేష్ , దినేష్, ఉదయ్ , జ్యోతి రామ్, వీర మహిళలు శారద, గాయత్రి, నిర్మల, జయలలిత జనసైనికులు గోపి, బబ్లూ , వంశీ తదితరులు పాల్గొన్నారు.

## చండీ కుమారికి విశిష్ట శాస్త్రవేత్త అవార్డు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని డిపార్ట్మెంట్ ఆఫ్ అప్లైడ్ మైక్రో బయాలజీ ఆచార్య చండీ కుమారి విశిష్ట శాస్త్రవేత్త అవార్డును లభించింది. ఈ అవార్డును సహజ వనరుల నిర్వహణ సుస్థిరత విభాగం ఉదయాన యూనివర్సిటీ బాలి ఇండోనేషియా ప్రధానం చేశారు. డిసెంబర్ 4న నిర్వహించిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ లో ఈ అవార్డును ఆమెకు అందజేశారు. ఆచార్య చండీ కుమారి చేసిన బోధన పరిశోధన సేవలను గుర్తించి ఉదయాన యూనివర్సిటీ ఇండోనేషియాలో ప్రధానం చేశారు.

## తుఫాను బాధితుల ఆకలి తీర్చిన శోభన్ నాయుడు



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం తాటిపర్తి ఎంపీటీసీ భర్త శోభన్ నాయుడు బుధవారం తుఫాను బాధితులు ఆకలి తీర్చి మానవత్వం చాటుకున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాను కారణంగా తొట్టంబేడు మండలంలో భారీ వర్షాలు కురిసిన సంగతి తెలిసిందే. ఈ వర్షంతో తొట్టంబేడు మండలంలో వందలాది కుటుంబాలు వారు నిరాశ్రయులు అయ్యారు. ఈ విషయం తెలుసుకున్న తాటిపర్తి ఎంపీటీసీ భర్త శోభన్ నాయుడు పొయ్య గిరిజన కాలనీకి వెళ్లారు. అక్కడ 50 కుటుంబాలకు పైగా తుఫాను బాధితులు ఉన్నట్లు గుర్తించారు. శోభన్ నాయుడు వీరందరికీ స్నాక్స్, బిస్కెట్లు అందజేసి ఆకలి తీర్చారు. శోభన్ నాయుడు సేవా గుణాన్ని గిరిజనులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో శోభన్ నాయుడుతో పాటు ఆయన అభిమానులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయండి

### - కక్ష దారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి
### - అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :**

హైకోర్టు ఆదేశాలు మేరకు రాబోయే శనివారం 9వ తేదీ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన న్యాయమూర్తులు శ్రీకాళహస్తి పట్టంలోని కోర్టు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస నాయక్ మరియు శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జ్ బేబీరాణి మరియు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణప్రియ ఒక ప్రకటనలో తెలిపారు. అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ రాబోయే జాతీయ లోక్ అదాలత్ కక్ష దారులు ఉపయోగించుకోవాలని, రాజీమార్గమే రాజ మార్గం అని తెలిపారు. ముఖ్యంగా అన్ని శాఖల వాళ్ళు అనగా పోలీసు, రెవెన్యూ, బ్యాంకు, న్యాయవాదులు వారి కక్ష దారులకు అవగాహన కల్పించి జాతీయ లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుటకు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. సివిల్, క్రిమినల్ కేసులు అన్నీ త్వరతగతిన పరిష్కారం చూపేందుకు లోక్ అదాలత్ ఉపయోగపడుతుందని అన్నారు. అన్ని రకాల ప్రీలిటికేషన్స్, పెండింగ్ కేసులు పరిష్కరించనున్నట్లు తెలిపారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి. ఆర్. అంబేద్కర్

**- జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బి. ఆర్. అంబేద్కర్ అని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు అన్నారు.డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక జిల్లా సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి, దర్గా సర్కిల్ వద్ద గల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి జాయింట్ కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి జేసి తో పాటు డి.ఆర్. ఓ. ఎన్.రాజశేఖర్, జెడ్ పి సి ఈ ఓ ప్రభాకర్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి రాజ్యలక్ష్మి, కలెక్టరేట్ ఏ.ఓ కులశేఖర్ తదితర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ భీంరావ్ రాంజీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14 న అప్పటి సెంట్రల్ ప్రావిన్సెస్‌లో సైనిక స్థావరమైన 'మౌ' గ్రామంలో



అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న జాయింట్ కలెక్టర్

ఇప్పటి మధ్యప్రదేశ్ లో) రాంజీ మలోజీ సాక్పాల్, భీమాబాయ్ దంపతులకు జన్మించారని తెలిపారు. 1912లో బి.ఏ. పరీక్షల్లో ఉత్తీర్ణుడయ్యాడని, 1915లో ఎం.ఏ., 1916లో పి.హెచ్.డి. పట్టాలను పొందాడని తెలిపారు. 32 సంవత్సరాల వయసులో డా.అంబేద్కర్, బార్-అట్-లా, కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి., లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి పట్టాలను పొందారన్నారు. నూతన రాజ్యాంగ సంస్కరణల కోసం సూచించేందుకు ఏర్పాటు చేసిన సైమన్ కమిషన్ భారతదేశాన్ని 1928 లో పర్యటిం చింది. ఆ పర్యటన అనంతరం ఆ కమిటీ బ్రిటీష్ ప్రభుత్వానికి అందించిన నివేదికను చర్చించడానికి బ్రిటీష్ ప్రభుత్వం మూడు రౌండ్ టేబుల్ సమావేశాలను ఏర్పరచింది. ఈ సమావేశాలు 1930, 1931,1932 లలో జరిగాయి. ఈ మూడు సమావేశా లకు అంబేద్కర్ హాజరు అయ్యారన్నారు. రాజ్యాంగం రాతప్రతిని తయారు చెయ్యడం కొరకు 1947 ఆగష్టు 29 న రాజ్యాంగ సభ ఒక డ్రాఫ్టు కమిటీని ఏర్పాటు అయ్యిం దని, బి.ఆర్.అంబేద్కర్ ఈ కమిటీకి అధ్యక్షులు గా ఉన్నారన్నారు. మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, కీర్తిగాంచిన డాక్టర్ భీమారావ్ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6 న కన్ను మూశారన్నారు.

## ప్రపంచ మేధావికి ఘన నివాళి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ సృష్టికర్త,ప్రపంచ మేధావి భారతరత్న బి ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతిని బుధవారం నాగిరెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఆయనకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బాబురెడ్డి మాట్లాడుతూ గొప్ప మేధా సంపత్తితో దార్శనిక దృష్టితో భారత రాజ్యాంగమనే పవిత్ర గ్రంధాన్ని అందించి చరిత్రలో నిలిచి పోయిన జ్ఞాని అంబేద్కర్ అని అన్నారు.పేద బడుగు,బలహీన,నిమ్న వర్గాలు సైతం అభివృద్ధి చెందేలా ప్రత్యేకమైన ఆర్టికల్ లను రూపొందించి అట్టడుగు వర్గాలను సైతం అభివృద్ధి పథంలో నడిచేలా దారి చూపిన దిక్సూచి లాంటి గ్రంథ రచన కోసం అనేక దేశాలు తిరిగి పరిశీలించి తయారు చేయటం అంబేద్కర్ లాంటి గొప్ప వ్యక్తికే సాధ్యం అయిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీనాక్షి, వాణిశ్రీ, మాధవన్, గంగాధరం, ఆంజప్ప, రాజేష్ బాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పరిపాలన అదనపు ఎస్పీ వెంకట్రావు, పోలీస్ అధికారులతో కలిసి ఆయన చిత్రపటానికి పుష్పాంజలు ఘటించి నివాళు లర్పించారు. అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలను ఆయన గుర్తు చేశారు. దేశంలో అంటరానితనం, సామాజిక వివక్షత ను సమూలంగా రూపుమాపేందుకు కృషి చేశారన్నారు. రాజ్యాంగ రచనలు అత్యంత ప్రామాణికంగా రచిస్తూ, బడుగు బలహీన వర్గాల వారికి తగిన హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచి సామాజిక వివక్షతను రూపుమాపే ప్రయత్నం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయం ఏవో కిషోర్ కుమార్, ఆర్ఐ నాగభూషణం, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కుప్పంలో ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**కుప్పం, మేజర్ న్యూస్:** అసమానతలు లేని సమాజ నిర్మాణమే బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యమని,ఆ లక్ష్య సాధన కోసం అందరం ఐక్యంగా పోరాడుదామని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ పేర్కొన్నారు. భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా కుప్పం మున్సిపాలిటీ



బస్టాండ్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులం పునాదులపై జాతిని గాని నీతిని గాని నిర్మించలేమని కుల ఆధారిత సమాజాన్ని కూలదోసి అసమానతలు లేని సమాజాన్ని స్థాపించాలనే అంబేద్కర్ లక్ష్య సాధన కొరకు పోరాడదామన్నారు. పున్యమైన బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితాన్ని అణగారిన వర్గాల సంక్షేమానికి అంకితం చేశారన్నారు. రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా సామాజిక సామరస్యానికి కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. దళిత కుటుంబం నుంచి వచ్చి.. అణగారిన వర్గాల ప్రయోజనాలకు మద్దతు ఇవ్వడంతో భారత రాజకీయాల్లో అత్యంత ముఖ్యమైన వ్యక్తులలో ఒకరిగా అంబేద్కర్ నిలిచారు అన్నారు.ఈ కార్యక్రమంలో కుప్పం మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్, వార్డు కౌన్సిలర్లు గణపతి, రాజ్ కుమార్,మోహన్ రామ్, అరవింద్,సయ్యద్ అలీ, ఎం ఆర్ సురేష్, నాగరాజు, విజయ్, జగన్,స్టేట్ డైరెక్టర్ శ్రీనివాస్ మూర్తి, గంగమ్మ గుడి ఎక్స్ చైర్మన్ సతీష్ కుమార్, ఐదవ వార్డ్ ఇంచార్జ్ సిపి మనోహర్, మైనారిటీ అధ్యక్షులు సర్దార్ భాషా, గంగమ్మ గుడి డైరెక్టర్ ఇందు కుమార్, సచివాలయ కన్వీనర్ రాజా ,అనుమంతు, కోఆప్షన్ మెంబర్ అరుల్, కో కన్వీనర్ జయశంకర్, రిటైర్డ్ టీచర్ సెల్వం సార్, ఆంజనేయ స్వామి గుడి చైర్మన్ కుమరేషన్, రత్న తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ కు ఘన నివాళి

**గుడిపల్లి మేజర్ న్యూస్:** డా. బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా మండలంలోని ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి కాలనీవాసులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం భాగ్యదేశం, సకల సంపదలు కలిగిన దేశం అయినా ఈ దేశంలో అసమానతలు మనిషిని మనిషిగా చూడని తత్వం కొనసాగుతున్న ధోరణిని అంబేద్కర్ గుర్తించారనీ. అదేవిధంగా మానవులందరు సమానమేనన్న అభ్యుదయవాది, స్త్రీల కు ఆర్థిక స్వావలంబన వుండాలని కాంక్షించిన దార్శనికుడు ఈ మహనీయుని గుర్తుచేసుకోవడం మనందరి బాధ్యతని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసు, లక్ష్మణ్, సురేష్, మునిరాజు పలువురు పాల్గొన్నారు.



## అంబేద్కర్ రాజ్యాంగం తోనే ఫలాలు



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంతోనే ఎస్సీ, ఎస్టీ లకు రిజర్వేషన్ ఫలాలు అందుకుంటున్నారని గిరిజన బంజారా రాష్ట్ర అధ్యక్షులు మూడే హరి చౌహాన్ నాయక్ అన్నారు. బడుగు బలహీనవర్గాల ఆరాధ్య దైవం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం ఎస్ వి యూనివర్సిటీ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర దళిత నాయకుడు మల్లారపు మధు, వైఎస్ఆర్సిపి నాయకులు రాజేష్ తో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన కల్పించిన రిజర్వేషన్ తోనే ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా నామినేటెడ్ పదవుల్లో ఉన్నత పదవులు అనుభవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు వెంకటేష్ నాయక్, అశోక్ నాయక్, చంద్రశేఖర్ నాయక్, నాగేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు నిత్యం అందుబాటులో ఉన్న వ్యక్తిని ఆదరించండి - దుర్గమ్మ



**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తిని ఆదరించాలని ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గమ్మ పేర్కొన్నారు. జగనన్నతో జనం భరత్ అన్నతో మనం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గమ్మ బుధవారం కుప్పం మున్సిపాలిటీ పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి మహిళలకు సారె ఇస్తూ రానున్న ఎన్నికల్లో భరత్ ను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని గెలిపించుకుంటే కుప్పం ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఒక్క అవకాశం ఇవ్వాలంటూ విజ్ఞప్తి చేశారు.

# అంబేద్కర్ ఆశయాలు కాంగ్రెస్తోనే సాధ్యం : గౌడపేర చిట్టిబాబు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆశయాలు కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని పిసిసి ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు చెప్పారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం తిరుపతి చైర్మన్ శివశంకర్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడపేర చిట్టిబాబు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకుంటోందన్నారు. ఇందుకు కారణం డాక్టర్



అంబేద్కర్ ఆశయాలను అమలు చేసే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉందని ప్రజలు గుర్తిస్తున్నారని తెలిపారు. మొన్న కర్ణాటక, నిన్న తెలంగాణ, రేపు 2024లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. శివశంకర్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందడుగు ఆయన ఆశయాలను అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఆ పార్టీ నాయకులు రాజగోపాల్, రామచంద్రయ్య, గోపి, వినోద్ పాల్గొన్నారు.

## డిసెంబరు 17 నుంచి జనవరి 14వ తేదీ వరకు
# ధనుర్మాస తిరుప్పావై ప్రవచనాలు

**- తిరుపతితోపాటు దేశవ్యాప్తంగా 216 కేంద్రాలు**

**తిరుపతి, మేజర్ న్యూస్ :** పవిత్ర ధనుర్మాసాన్ని పురస్కరించుకుని డిసెంబరు 17 నుంచి 2024 జనవరి 14వ తేదీ వరకు తిరుపతితోపాటు దేశవ్యాప్తంగా 216 కేంద్రాల్లో ప్రముఖ పండితులు తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. తిరుమల శ్రీవారి ఆలయంలోనూ ధనుర్మాసంలో సుప్రభాతం బదులు తిరుప్పావై నివేదించడం విశేషం. తిరుపతిలో అన్నమాచార్య కళామందిరంతోపాటు ఏడు ప్రాంతాల్లో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేస్తారు. 12 మంది ఆళ్వారులలో ఒకరైన శ్రీ గోదాదేవి ధనుర్మాసం వ్రతం చేశారు. ఈ వ్రతం చేయడం వల్ల దేశం సమృద్ధిగా, సుభిక్షంగా ఉంటుంది. ద్వాపరయుగంలో గోపికలు ఈ వ్రతాన్ని ఆచరించి శ్రీకృష్ణుని కృపకు పాత్రులయ్యారని భాగవతం దశమ స్కందంలో పేర్కొనబడింది. ఈ వ్రతం ఎలా పాటించాలనే విషయాన్ని శ్రీ గోదాదేవి 30 పాశురాలతో కూడిన తిరుప్పావై దివ్యప్రబంధాన్ని లోకానికి అందించారు. ఈ తిరుప్పావై సారాంశం భగవంతునికి కైంకర్యం చేయడమే. ఈ వ్రతం ఒకరు చేయడం కాకుండా అందరినీ కలుపుకుని చేస్తే గొప్ప ఫలితం ఉంటుందని పండితులు చెబుతారు. ఈ సంప్రదాయం ప్రకారం దేశవ్యాప్తంగా గల అన్ని వైష్ణవ దేవాలయాలలో తిరుప్పావై శాత్తుమొర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

## అంబేద్కర్ జీవనం దేశ సమాజానికి అర్పితం



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** సమతా, మమతా, జనతా మూడు అంశాలపైనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవనం సాగిందని, ఆయన భారతదేశ జాతి ఉద్ధరణకు పాటుపడ్డారని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్- ఛాన్స్ లర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి అన్నారు. అంబేద్కర్ 67వ వర్ధంతి సంస్కృత విశ్వవిద్యాలయంలోని అకాడమిక్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్.జె.రమాశ్రీ చీఫ్ వార్డెన్ ప్రొఫెసర్ పి.వెంకటరావు, చీఫ్ వార్డెన్ ప్రొఫెసర్ పి.వెంకటరావు, ఎస్.సి సెల్ లైజన్ ఆఫీసర్ డాక్టర్ జె.బి.చక్రవర్తి, స్కూల్ ఆఫ్ సాహిత్య సంస్కృతి డీన్ ప్రొఫెసర్. సి.లలిత రాణి తో కలసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఉత్తమ రాజ్యాంగాన్ని నిర్మించి, భారతదేశాన్ని ఉన్నత పదంలో, అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లడానికి దోహదపడిందని వివరించారు. అంబేద్కర్ చేసిన సేవ, కృషి అవిస్మరణీయమని తెలియజేశారు. అంబేద్కర్ చేసినటువంటి కృషి అవిస్మరణీయమని, ఆయన జీవిత అంశాలను పాఠ్యాంశాలుగా పాఠ్యపుస్తకాలలో చేర్చి తద్వారా భావితరానికి కష్టాన్ని, దేశభక్తిని, సేవలను విద్యార్థులకు తెలియజేయాలన్నారు. ఈకార్యక్రమానికి సభాధ్యక్షులుగా తెలుగు విభాగం ఆచార్యులు డాక్టర్ బి.నల్లన్న వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.చందూలాల్, ప్రొ.ఆర్.చంద్రశేఖర్, విశ్వవిద్యాలయంలోని ఇతర విభాగాల ఆచార్యులు, భోధనేతర సిబ్బంది, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడల్లో సత్తా చాటుతున్న కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థిని

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం డిగ్రీ కళాశాలలో బి.కం రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని జె. మౌనిక ఇటీవల తిరుపతిలో జరిగిన ఇంటర్ కాలేజి యెట్ ఖోఖో పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి సౌత్రన్ పోటీలలో పాల్గొనీ ఎస్.వి. యూనివర్సిటి జట్టుకు ఎంపికైనదని వారు తెలిపారు. విద్యతో పాటు క్రీడల్లో కూడ రాణిస్తున్న మౌనిక ప్రతిభను కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజ్ , వైస్ చైర్మెన్ సాగర్ రాజ్ కొనియాడారు. ఈ సందర్భంగా మౌనికను, ఆమెకు తర్ఫీదును ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ సుదాకర్ ను కళాశాల ప్రిన్సిపాల్ తి. సుధారాణి అభినందించారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించటమే
# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

**కుప్పం, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులందరికీ అందించటమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముఖ్య ఉద్దేశమని భారతీయ జనతా పార్టీ కుప్పం నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ జి.శివశంకర్ పేర్కొన్నారు.కుప్పం మండల పరిధిలోని వెండుగంపల్లి గ్రామ పంచాయతీ సచివాలయం దగ్గర వికసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలన గురించి కేంద్ర పథకాలను ప్రజలలోకి తీసుకుపోవడానికి లబ్ధి పొందకుండా ఉండే వారికి లబ్ధి చేరాలని ఉద్దేశంతో కేంద్రం నుండి డిజిటల్ వ్యాన్ రావడంతో పర్యవేక్షించడం జరిగిందనీ తెలిపారు. ఇందులో ముఖ్యంగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్, స్వచ్ఛ భారత్ కింద మరుగుదొడ్ల నిర్మాణం, పీఎం కిసాన్ సమన్ యోజన కింద రైతులకు 6000 రూపాయలు, 100 రోజుల ఉపాధి హామీ పథకం, ఉచిత కరోనా వ్యాక్సిన్, వీధి దీపాలు అయితే ఏమి, సిసి రోడ్లు, ఆయుష్మాన్ భారత్, సుకన్య సమృద్ధి యోజన ఆడపిల్లలకు, గ్రామీణ సడక్ యోజన కింద రోడ్డు నిర్మాణం, ఆవాస్ యోజన ఇల్లు నిర్మాణం, బాలింతలకు పౌష్టికాహారం, రైతులకు ఎరువుల మీద సబ్సిడీ, జన్ ధన్ జీరో అకౌంట్ ఓపెనింగ్, ముద్ర లోను, ఈ శ్రమ్ కార్డులు (లేబర్ కార్డు), ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏమనగా కేంద్రం నుంచి వచ్చే పథకాలు ప్రతి ఒక్క పేద కుటుంబానికి చెందాలనేదే నరేంద్ర మోడీ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కుప్పం నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ జి శివశంకర్ ఆయా డిపార్ట్మెంట్ కు సంబంధిత అధికారులు, గ్రామానికి చెందిన ప్రజలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి ఏడు గంగమ్మ జాతర సందర్భంగా అంబలి కార్యక్రమం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఏడు గంగమ్మ జాతర సందర్భంగా గాంధీ వీధి గంగమ్మ వద్ద కొల్లూరు హరినాథ్ నాయుడు తండ్రి కీ.శే.కొల్లూరు నారాయణ నాయుడు జ్ఞాపకార్థం గాంధీ విధి గంగమ్మ వద్ద అంబిలి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొని భక్తులకు అందజేశారు. అనంతరం గాంధీ విధి గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారు ఆశీస్సులు పొందారు అనంతరం గాంధీ విధి గంగమ్మ జాతర కమిటీ సభ్యులు ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులుని శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కందల రూపేష్, జలకం కిషోర్, కుప్పయ్య, కిరణ్, రూపేష్, భరత్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐ సుబ్బారెడ్డి ని కలిసిన వైసీపీ నేతలు

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ అర్బన్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్ఐ సుబ్బారెడ్డి నీ మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు రంగన్న, గణపతి, రాజ్ కుమార్,మోహన్ రామ్, అరవింద్,సయ్యద్ అలీ, ఎం ఆర్ సురేష్, నాగరాజు, విజయ్, జగన్ ,స్టేట్ డైరెక్టర్ శ్రీనివాస్ మూర్తి,గంగమ్మ గుడి ఎక్స్ చైర్మన్ సతీష్ కుమార్, 5 వ వార్డ్ ఇంచార్జ్ సిపి మనోహర్, మైనారిటీ అధ్యక్షులు సర్దార్ భాషా, గంగమ్మ గుడి డైరెక్టర్ ఇందు కుమార్, సచివాలయ కన్వీనర్ రాజా ,అనుమంతు, కోఆప్షన్ మెంబర్ అరుల్, కో కన్వీనర్ జయశంకర్, రిటైర్డ్ టీచర్ సెల్వం సార్, ఆంజనేయ స్వామి గుడి చైర్మన్ కుమరేషన్, మరియు రత్న తదితరులు పాల్గొన్నారు



### షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో
## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి

**తిరుపతి అర్బన్ మేజర్ న్యూస్** షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో... తిరుపతి అంబేద్కర్ భవన్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బస్టాండ్ సమీపంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ భవన్ అధ్యక్షులు చంగల్ రాయల్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత ,సంఘసంస్కర్త , బహుముఖ ప్రజ్ఞాశాలి, అలాగే ఇతర నాయకులు కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికే కాక, బల్బు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన కృషిని , సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎల్ సుబ్రహ్మణ్యం, కోశాధికారి ధనంజయలు, వైస్ ప్రెసిడెంట్ వెంకట ముని, జై రామ్, మురళి, జాయింట్ సెక్రెటరీ సుబ్రహ్మణ్యం, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రామానుజులు, అడ్వైజర్లు గురవయ్య, యువజన సంఘ నాయకులు శంకర్, కార్యవర్గ సభ్యులు మునీంద్ర, అభినయ కార్తీక్, పల్లుగున తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ జీవితం ఆదర్శం



**అంబేద్కర్ నివాళులర్పిస్తున్న నగరపాలక సంస్థ కమిషన్ హరిత, అధికారులు**

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శమని నగరపాలక సంస్థ కమిషన్ హరిత అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కమిషనర్ హరిత మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతకి ఉన్నత బాటలు వేసిన అంబేద్కర్ అందరి మదిలో చిరస్మరణీయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నారాయణ, కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, తుడా సెక్రటరి లక్ష్మీ, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, స్మార్ట్ సిటీ జి.ఎం. చంద్రమౌళి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా బిఆర్ అంబేద్కర్

**గుడిపాల, మేజర్న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి. ఆర్. అంబేద్కర్ అని గుడిపాల యువజన సంఘం అధ్యక్షుడు నంబిక్ రాజ్ అన్నారు. ఈ సందర్భంగా నంబిక రాజు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు రూపకల్పన ఆశాజ్యోతి డాక్టర్ అంబేద్కర్ అని తెలిపారు. భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ అంబేద్కర్ అని తెలిపారు. ప్రపంచ మేధావి అని తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహదేవన్, నవీన్, ప్రదీప్, ప్రకాష్లు పాల్గొన్నారు.



## అంబేద్కర్‌కి ఘన నివాళి



**కుప్పం,మేజర్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేత్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా కుప్పం బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి దళిత నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కన్నన్ మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం సమానత్వం కోసం ఆయన కృషి ఎనలేనిదని అన్నారు . భారత రాజ్యాంగ శిల్పి, సంఘ సంస్కర్త మహా మేధావి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల దళిత నాయకులు, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నన్ ,విజయ్ కుమార్ ,మునుస్వామి, మురుగేష్ బాబు, రామకృష్ణ, గిరి ,తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం సీనియర్ నాయకురాలు మృతి పట్ల సంతాపం



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలం డి ఎం పురం గ్రామానికి చెందిన సుబ్బమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో మృతదేహానికి గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ థామస్ మృతదేహానికి పూలమాలేసి నివాళు లర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి గత ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ఎనలేని కృషి చేశారని లా మృతి పట్ల పార్టీ తీరనిలోటు అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చంగ్రలా యాదవ్, ఎస్సీ సెల్ నాయకుడు గోవిందరాజులు, వెంకట ముని, నీది, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష మెజార్టీ లక్షంగా పనిచేద్దాం

- ఎమ్మెల్సీ కంచర్ల



**కుప్పం, మేజర్ న్యూస్ :** టిడిపి అధినేత చంద్రబాబుకు రానున్న ఎన్నికల్లో కుప్పంలో లక్ష మెజార్టీ లక్ష్తంగా టిడిపి శ్రేణులు కలిసి కట్టుగా పనిచేయాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం కుప్పం టిడిపి కార్యాలయంలో టిడిపి నేతలు సమావేశం అయ్యారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, గతం గుర్తు చేసుకుందాం.. బాబు రుణం తీర్చు కుందాం తదితర కార్యక్రమాల గురించి టిడిపి నేతలు చర్చించారు. కార్యక్రమంలో కుప్పం ఇంచార్జ మునిరత్నం, చంద్రశేఖర్ , మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజకుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్,తో పాటు పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

## గ్రామదేవత శ్రీ బంగారం ఆలయంలో హుండీ లెక్కింపు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో వెలసిన గ్రామదేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో పరకామణి (హుండీ లెక్కింపు) కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఆలయ హుండీ ఆదాయం 1,48,520/- నగదును గంగ జాతరకు మరియు ఆలయ అభివృద్ధికి కొరకు ఉపయోగించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమమునకు రంగనాథ మొదలియార్, చంద్రశేఖర్ పిళ్ళై, రామిశెట్టి రాజశేఖర్, తులసి పాల్గొన్నారు.

# చంద్రగిరిలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

### - రాజకీయాలకతీతంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు నిరుపమానమని ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి అన్నారు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'భారతీ రాజ్యాంగ ప్రదాత, దేశ పాలనా మార్గదర్శకాల విధాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మనం ఆయన్ని స్మరించుకోవాలని చెప్పారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఆ మహనీయుని అడుగుజాడల్లో నడుస్తూ మన ప్రభుత్వం బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి అహర్నిశలూ కృషి చేస్తోందని ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. రాజ్యాంగాన్ని రచించి దేశ స్వతంత్రానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెన్నుదన్నుగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి రాజ్యాంగ నిర్మాత దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి



చేయాలని అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బాదురు ఎల్లయ్య పిలుపునిచ్చారు. బుధవారం చంద్రగిరిలో అంబేద్కర్ సర్కిల్ వద్ద 67వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి గజ పూలమాలవేసి ఘనముగా నివాళులు అర్పించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుణ్యమూర్తి, దళిత సంఘాల నాయకులు పెద్ద సంఖ్యల విచ్చేసి అంబేద్కర్ కు పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బాదురు ఎల్లయ్య మాట్లాడుతూ అంబేద్కర్ చిన్నతనం నుండి విధిలో సురుకైన పాత్ర వహించేవారని చెప్పారు. బాబా సాహెబ్ డా" బీఆర్ అంబేద్కర్ 1956, అక్టోబర్ 14న నాగపూర్‌లో లక్షల మంది అనుచరులతో హిందూ మతాన్ని వదిలి, బౌద్ధం స్వీకరించారు. నాగపూర్ నాగజాతి ప్రజలు జీవించిన భూమి గనుక,వారంతా బౌద్ధులు గనుక, తాను బౌద్ధం స్వీకరించడానికి నాగ పూర్‌ను ఎంచుకున్నానని ఆయన ప్రకటించారు. అంతే గాని, నాగ్‌పూర్‌లో ఆరెస్సెస్ వారి ప్రధాన కార్యాలయం ఉందని వారి ప్రధానితో తగ్గించేందుకు అంబేద్కర్ కృషి చేశారని చెప్పారు.డిసెంబర్ 6 అంబేద్కర్ కన్ను మూశారు. ఆయన మరణం వెనుక ఓ కుట్ర ఉందనీ, ఆయన మరణించిన నాటి నుండి నేటి దాకా ఒక ఆరో పణ ఉంది. ఆ ఆరోపణ నిజం కాదని అటు భారత ప్రభుత్వం తెలిపింది అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏ ఏ పీ ఎస్ ప్రధాన కార్యదర్శి నీరు గట్టు శ్రీపతి. మండే రావు, మద్దెల అంకాలయ్య అయితే పల్లి బాలసుబ్రమణ్యం. నక్క సుబ్రహ్మణ్యం, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బాపన పట్టు అమ్ములు, దళిత నాయకులు నాగరాజ. ఎన్ నాగరాజ, పరమాల గోపి పాల్గొన్నారు.

## సమ సమాజ స్థాపకుడు అంబేద్కర్

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



సమ సమాజ స్థాపకుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని, అన్ని వర్గాలకు కృషి చేశారని ఎపిఎస్ పిడిసిఎల్ డైరెక్టర్ ఎన్.వి.ఎస్. సుబ్బరాజు అన్నారు. ఎపిఎస్ పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భావితరాలకు ఆదర్శవంతంగా నిలిచారని కొనియాడారు. సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు ఆయన ఎనలేని కృషి చేశారని తెలిపారు. సంస్థ ఉద్యోగులందరూ ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ సంస్థ అభివృద్ధికి తమవంతు చేయూతను అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఫైనాన్స్) వి.ఎన్. బాబు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణాదేవి, వై. లక్ష్మీనరసయ్య, కె. ఆర్. ఎస్. ధర్మజ్ఞాని, జాయింట్ సెక్రటరీ ఎ. రాధా జయశ్రీ, జనరల్ మేనేజర్లు ఆదిశేషయ్య, పద్మ, శోభా వాలెంటీనా, శారద, సురేంద్ర రావు, చంద్ర శేఖర్ రావు, శ్రీకాంత్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు జయరామయ్య, సుబ్రమణ్యం, శంకరయ్య, జయచంద్ర పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. బుధవారం కళాశాలలో అసోసియేట్ డీన్ డా.జి.ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ ,ఓబీసీ, మైనారిటీ సెల్ ఇన్చార్జి అధికారి డాక్టర్ జి.పి.లీలావతి, మెంబర్ ఆఫ్ బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డా.పి.వి.సత్యగోపాల్, విద్యార్థుల కార్యకలాపాల ఇన్చార్జి అధికారి డాక్టర్ ఎం. గురివిరెడ్డి లు కలసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు డా.బి.ఆర్.అంబేద్కర్ జీవన శైలి, అధిరోహించిన పదవులు, భారత రాజ్యాంగాన్ని రచించడం, దళితులు, మహిళలు, సమాజానికి ఆయన చేసిన సేవా, సంస్కరణలు గురించి తెలియజేశారు. విద్యార్థినీ, విద్యార్థులు ఆయన విధానాలను అలవరచుకొని ఉన్నత స్థాయిలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాల్లో పంట నష్టాన్ని నమోదు చేసుకోండి:ఏ ఓ సుహర్ లత



**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** మండలంలో వ్యవసాయ పంటలు సాగుచేస్తూ తుఫాను వల్ల పంట నష్టపోయిన రైతులు,తమ దగ్గర లోని రైతు భరోస కేంద్రాల్లో అందుబాటులో ఉన్న వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని స్థానిక మండల వ్యవసాయ అధికారిణి కె సుహర్ లత పేర్కొన్నారు. వివిఏల వద్ద ఈ పంట నమోదు చేసుకుని,పంట నష్టం జరిగినచో యాప్ నందు నమోదు చేసుకోవలసినదిగా రైతులను కోరారు.

## ప్రతి పేద వాడి ఇంటి ముంగిట ప్రభుత్వ వైద్య సేవలు : డాక్టర్ అనూష



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో నారగల్లు గ్రామ పరిధిలో ఈరోజు ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు డాక్టర్ అనూష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆరోగ్యమే ఉండటమే జగన్ ప్రభుత్వ కర్తవ్యమని డాక్టర్ అనూష తెలిపారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎవరికైనా జ్వరం, దగ్గు తలనొప్పి, విరోచనాలు, మొదలైన సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. నీటిని నిల్వ ఉండకుండా చూడాలని నీటిని నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని ఆమె ప్రజలకు సూచించారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండడమే జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఆమె తెలిపారు. మంచాన బారిన పడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందంతో పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు. కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 67మంది ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. డాక్టర్ అనూష సుమతి, హేమావతి, గీత, కవిత తమరి, శ్రీకర్, కవిత, 104 ప్రవీణ్ సిబ్బంది ,రోగులు పాల్గొన్నారు.

## ఎక్స్ప్రెస్ రైలు స్టాపింగ్ కోసం చంద్రబాబు లేఖ

**కుప్పం, మేజర్‌న్యూస్:** బెంగళూరు నుండి నర్సాపురంకు రాకపోకలు సాగించే ఎస్ఎంవిటి ఎక్స్ప్రెస్ రైలుకు కుప్పంలో స్టాపింగ్ ఇవ్వాలని మాజీ ముఖ్యమంత్రి, కుప్పం ఎమ్మెల్యే చంద్రబాబు సౌత్ జోన్ రైల్వే డివిజినల్ మేనేజరుకు బుధవారం లేఖ రాశారు. కుప్పం మూడు రాష్ట్రాల కూడలిలో ఉన్నందున ప్రజల సౌకర్యార్థం రైలును కుప్పంలో నిలుపుదల చేయాలని లేఖలో చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

# కృష్ణాపురం జలాశయానికి జలసిరి హారతి ఇచ్చిన ఎంపీపీ



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):**

కార్వేటినగరం మండలం అమ్మపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న కృష్ణాపురం జలాశయం గత నాలుగు రోజులకు కురుస్తున్న వర్షాలకు పూర్తిస్థాయిలో నిండడంతొ స్థానిక ఎంపీపీ లతాబాలాజీ, సర్పంచ్ భారతి ధనశేఖర్ రాజు, జలసిరి హారతి ని ఇచ్చారు, కుడి ఎడమ కాలువల ద్వారా నీటిని చెరువ సరఫరా చేశారు. గత ఐదు సంవత్సరాలుగా కృష్ణాపురం జలాశయం సంబం ధించి ఎటువంటి పనులు చేయలేదు. వివిధ విభాగాలలో 15 మంది పని చేసే వారిని, అయితే ప్రస్తుతం ఎవరూ పనిచేయడం లేదని, పదవీ విరమణ చెందిన ఇద్దరు ఉద్యోగస్తులు తాత్కాలికంగా విధులు నిర్వహిస్తున్నారు. వీరి కూడా వేతనాలు ఐదు సంవత్సరాలుగా ఇవ్వడం లేదని వాపోయారు. డ్యాముకు సంబంధించి ఇటు ఎటువంటి అభివృ ద్ధి పనులు చేయలేదు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కార్తీక్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు పట్నం ప్రభాకర్ రెడ్డి, కార్వేటి నగర్ సర్పంచ్ ధనంజయవర్మ, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం

**బైరెడ్డి పల్లి మేజర్ న్యూస్**

ధర్మపురి గ్రామం నందు గ్రామ సర్పంచి అధ్యక్షతన వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ విజయ చందర్ మాట్లాడుతూ.. ఆయుష్మాన్ భారత్ సేవలు, ప్రధానమంత్రి సురక్షిత మాతృఅభియాన్, ప్రధానమంత్రి మాతృ వందన యోజన, జననీ సురక్ష యోజన, జననీశిశు సురక్ష కార్యక్ర మం టిబి ముక్తభారత్,, అనేమియా ముక్తభారత్ రాష్ట్రీయ బాలస్వస్థ కార్యక్రమము మొదలగు కార్యక్రమంల గురించి వివరించారు మరియు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా రక్తపోటు, మధుమేహము ఉన్నవారికి గర్భవతులు, బాలింతలు చిన్నపిల్లలకు, పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగినది సావిత్రి హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ... బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరములు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు

## కార్తీకమాసం సందర్భంగా ఆకాశ దీపం

### - శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు,

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**

శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా సాయంత్రం ఉంజల సేవ మండపం వద్ద ఆకాశ దీపాన్ని వెలిగించారు , ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు టెంపుల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం దేవస్థాన పాలక మండలి సభ్యులు ,ప్రత్యేక ఆహ్వాన సభ్యులు ఆలయ అధికారులు వేద పండితులు అర్ధగిరి, జోష్ శర్మ, విష్ణుభట్ల శర్మ, అర్చకులు అప్పాజీ శర్మ, చందు శర్మ దేవస్థానం సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు .

## సహాయం కోసం ఎదురు చూపులు

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:**



మావిల్లపాడు హరిజనవాడలోని సుమారు 20 కుటుంబాలు నీటమునిగాయి. ఇళ్ళు కూలిపోయిన గ్రామీణులు సహాయం కోసం ఎదురు చూస్తున్న పరిస్థితి నెలకొంది. నిత్యావసర సరకులు,నిత్యం ధరించే వస్త్రాలు తడిచిముద్దయ్యాయి. సంతవేలూరు పడమట హరిజనవాడకు చెందిన సుబ్బలక్ష్మి, ఈశ్వరయ్య,వెంకటేశు, మండలంలో పలు చోట్ల తదితర కుటుంబాలు నిరాశ్రయులు అయ్యారు. యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఏర్పడింది.

# ప్రపంచ దేశాలకు రాజ్యాంగం ఆదర్శం

## : డాక్టర్ ఆర్ వి కుమార్

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

ప్రపంచ దేశాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ఆదర్శమని ఉపకులపతి డాక్టర్ ఆర్.వి. కుమార్ తెలియజేశారు. డా బి.ఆర్. అంబేద్కర్ 67వ వర్ధంతి స్విమ్స్ ఆస్పత్రిలోనీ డైరెక్టర్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్విమ్స్ ఉపకులపతి డా. ఆర్.వి కుమార్ హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజాలి ఘటించి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ రచించిన భారతరాజ్యాంగం ప్రపంచదే శాలకు ఆదర్శంగా నిలిచిందని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు నిరుపమా నమైన వన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టిన వారు మహనీయులవుతారని, దానికి నిదర్శనం అంబేద్కర్ అని తెలిపారు. అంబేద్కర్ రాజకీయంగా, ఆర్థిక పరంగా సమాజంలో అసమానతలను తొలగించడానికి విశేషమైన కృషి చేశారని తెలిపారు. దేశంలో ప్రభుత్వాలు ఈ రాజకీయ ఆర్థిక అంశాలపై అంబేద్కర్ ఆలోచనా విధానంతో పనిచేస్తే దేశం, రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు వెళుతుంద న్నారు. స్త్రీల స్వేచ్ఛకు, స్త్రీల అభ్యుదయానికి సరిపడే చట్టాలను రాజ్యాంగంలో పొందుపరిచారని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో ఎస్టిఎంసి (డబ్ల్యూ) ప్రిన్సిపల్ డాక్టర్ ఉషాకళావత్, లైసెనింగ్ ఆఫీసర్ డా అమర్నా థ్, కో ఆర్డినేటర్ పసల రామూర్తి, ఎస్.సి. ఎస్.టి. వెల్ఫేర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె. భూపాల్, జనరల్ సెక్రటరీ గంగాధర్, ట్రెజరర్ బెనర్జీ. వైస్ ప్రెసిడెంట్ శివయ్య, దర్గయ్య, రాజేష్, సతీష్, మధుబాబు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



పెనుమూరులో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మండల వైకాపా నాయకులు

**పెనుమూరు, మేజర్ న్యూస్:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని బుధవారం పెనుమూరు మండలంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా సామాజిక సామరస్యానికి కృషి వ్యక్తి అని కొనియాడారు. దళిత కుటుంబం నుంచి వచ్చి.. అణగారిన వర్గాల ప్రయోజనాలకు మద్దతు ఇవ్వడంతో భారత రాజకీయాల్లో అత్యంత ముఖ్యమైన వ్యక్తులలో ఒకరిగా అంబేద్కర్ నిలిచారు వారు కొనియాడారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు మండల వైఎస్ఆర్ పార్టీ నాయకులు. ఏఎంసీ చైర్మన్ కమలాకర్ రెడ్డి,నియోజకవర్గం మహిళా అద్యక్షురాలు యశోదారెడ్డి,జిల్లా కార్యవర్గసభ్యులు దూది మోహన్,మాజీ ఎంపీటీసి కృష్ణారెడ్డి,యువత అద్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి,బీసీ సెల్ మండల అద్యక్షుడు పండరినాథ్,ఎస్సీ సెల్ అద్యక్షుడు దాము,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మురళి,ఎంపీటీసి సుబ్రహ్మణ్యం రెడ్డి,ప్రచార కమిటీ అద్యక్షుడు యతీశ్వర్ నాయుడు,సచివాలయం కన్వీనర్ రామకృష్ణారెడ్డి, హేమంత్ రెడ్డి, మండలంలోని వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## జల్లిపేట గ్రామ సమీప పంటపొలాలపై గంపుఏనుగులు ద్వంసం

**పలమనేరు, మేజర్‌న్యూస్:**



రూరల్ మండలం లోని జల్లిపేట గ్రామంలో మంగళవారం రాత్రి 7 ఏనుగులు వచ్చి గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ అనే రైతులకు చెందిన 1.50 ఎకరాలు వరిపంట. ఉషారాణి అనే రైతుకు చెందిన 1 ఎకరం వరి పంట. పద్మనాభం నాయుడు అనే రైతుకు చెందిన మామిడి తోటకు వేసిన ఫెన్సింగ్ మరియు గేట్లు విరిచేసి మామిడి తోటలోకి ప్రవేశించి మామిడి కొమ్మలను విరచేసి తరువాత సమీప మరికొందరి రైతులకు చెందిన వివిధ రకరకాల పంటలను ద్వంసం చేసి నష్టపరిచాయి ఈ విషయాన్ని అటవీశాఖ అధికారులకు తెలియపరచడంతో వారు ట్రాకర్ సాయంతో వాటిని ఉదయానికి సమీప అడవికి మళ్లించారు. ప్రవీణ్ కుమార్ అనే రైతుకు చెందిన పైపులు గేటువాళ్ళను ద్వంసం చేశాయి. చేతి అందే సమయంలో ఏనుగుల గుంపు పొలాలు మీద పడడం తో రైతులు లబో దిబో మంటున్నారు. సంభంధిత అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయాలని కోరారు.

వరద బాధిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న సిపిఎం నాయకులు



## తుపాను బాధితులను ఆదుకోండి - సీపీఎం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మిచౌంగ్ తుపాను బాధితులను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య డిమాండ్ చేశారు. సిపిఎం నాయకుల బృందం బుధవారం తొట్టంబేడు మండలం తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించింది. ఈదులగుంట, చెంచులక్ష్మి కాలనీ, తంగేళ్ల పాలెం శ్రీరామ్ నగర్ కాలనీ, బోనుపల్లి, కంచనపల్లి, చేమూరు, చియ్యవరం తదితర గ్రామాల్లో పర్యటించి తుపాను బాధితులను పరామర్శించింది. ఆస్తి, పంట నష్టాలపై ఆరా తీసింది. అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ మిచౌంగ్ తుపాన్ తొట్టంబేడు మండలంలో తీవ్ర నష్టాన్ని కలగజేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెయ్యి ఎకరాల్లో వరి పంటలు నీటమునిగాయని తెలిపారు. వందల సంఖ్యలో ఇల్లు దెబ్బతినడంతో పేదలు ఐదు రోజులపాటు నిరాశ్రయులయ్యారని వాపోయారు. ముంపు ప్రాంతాలైన ఈదులగుంట, చెంచులక్ష్మి కాలనీ, శ్రీరామ్ కాలనీలో ఇళ్లలోకి నీరు చేరి పూరిల్లు కూలిపోయాయని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి తుపాను నష్టాన్ని వెంటనే అంచనా వేయాలని కోరారు. బాధితులకు తక్షణ సాయంగా ప్రభుత్వం ఇస్తామన్న రూ.2500 ఆర్థిక సాయం, 20 కిలోల బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేయాలని డిమాండ్ చేశారు. తందనంతరం తుపాన్ నష్టంపై తొట్టంబేడు తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. పెనగడం గురవయ్య, గంధం మణి, వెలివేంద్రం తదితరులు పాల్గొన్నారు.

## విమర్శకు మార్గదర్శకుడు కట్టమంచి

### :ఆచార్య అరుణకుమారి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



ఆచార్యులు జి.అరుణకుమారిని సత్కరిస్తున్న ప్రొఫెసర్, విసి సుందరవల్లి

ఆధునిక విమర్శకు మార్గదర్శకుడు కట్టమంచి అని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు జి.అరుణకుమారి అన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయనశాఖ ఆధ్వర్యంలో బుధవారం ధర్మనిధి ఉపన్యాస కార్యక్రమం జరిగింది. ఆచార్య కట్టమంచి రామలింగారెడ్డి పేరుతో జరిగిన ఈ ఉపన్యాస కార్యక్రమంలో "ఆధునిక సాహిత్య విమర్శ - దృక్పథాలు"అనే అంశంపై హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు జి.అరుణకుమారి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రాచీన కాలం నుండి విమర్శవుందని, అది వ్యాఖ్యల రూపంలో వుండేదని, ఆధునిక కాలంలో కట్టమంచి రామలింగారెడ్డి విమర్శను విచారం పదంతో సూచించారని, సి పి బ్రౌన్ వంటి మహనీయుల వల్ల గ్రంథపరిష్కరణ మెళకువలు నేర్చుకుందని, రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ వేమన పై చేసిన విమర్శ మనకు మార్గదర్శి అని అన్నారు. వర్సిటీ ఇన్ చార్జి వీసీ ఆచార్య జీఎం సుందరవల్లి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ తెలుగు శాఖతో తనకు నాలుగు దశాబ్దాల అనుబంధం వుందన్నారు. ఈ కార్యక్రమాన్నిఎస్వీయూ తెలుగు విభాగాధిపతి ఆచార్య ఆర్. రాజేశ్వరమ్మ నిర్వహించారు. ఉపన్యాస ప్రాధాన్యతను ఆచార్య శ్రీనివాసులు ఒడ్డి తెలుపగా, అతిథి ఉపన్యాసకులైన డా. సునీల్ కుమార్, డా. బ్రహ్మానందరెడ్డి, డా.ఆదిశేషయ్య, డా. అశోక్ సాహితీ వేత్తలు, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 67వ వర్ధంతి



**పుంగనూరు, మేజర్ న్యూస్:**
అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా పుంగనూరు స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు అంబేద్కర్ కి బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమములో నాయకులు మాట్లాడుతూ,అణగారిన వర్గాల ఆశాజ్యోతి అయిన అంబేద్కర్ మన మధ్య నుండి భౌతికంగా దూరమైనా ఆయన మనకోసం ఇచ్చిన రాజ్యాంగం మాత్రం ఈ ప్రపంచం ఉన్నంత వరకు మనతోనే ఉంటుందని ఆయనను ఏ ఒక్కరూ మరచి పోరని ఆయన మనకు కల్పించిన ఓటు హక్కును అమ్ముకోకుండా మనకు, మన బిడ్డలకు మంచి చేసే వారిని ఎన్నుకోవాలని ఎవరు ఓటును అమ్ముకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమములో నాయకులు ఎన్.ఆర్ అశోక్,శ్రీనివాసులు, నాగ, రెడ్డప్ప, రమేష్, శీన, ఈశ్వర, భాస్కర్, సుమిత్ర రమణ, జేబీ చిన్నప్ప, నాగరాజ, శంకర, కుమార్, అంబరీష్, కమ్మి రెడ్డప్ప, లాయర్ శ్రీనివాసులు, నరసింహులు, నాగరాజ, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో శరవేగంగా జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:**
పుంగనూరు పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు గత కొద్ది రోజులుగా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది మాట్లాడుతూ, నిత్యం వేలాది వాహనాలు వచ్చిపోతుండగా రద్దీ అధికమైందనీ పట్టణంలో సుమారు పది కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. రోడ్డు వెడల్పు పనులతో పచ్చని చెట్లు రహదారికి ఇరువైపులా ఉన్న ఏళ్ల కాలం నాటి చెట్లను తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసులు అష్ట కష్టాలు పడాల్సి వస్తుంది. ప్రతిరోజు వేలాదిమంది వివిధ పనుల కోసం వెళుతుంటారు. పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి సహకారంతో రూ.44 కోట్లతో పనులు చేపట్టామన్నారు. విస్తరణ పనులు పూర్తయితే ట్రాఫిక్ సమస్యలు తొలుగుతాయని అధికారులు తెలిపారు.

## ఘనంగా అంబేద్కర్ 67వవర్ధంతి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతిని పెద్దపంజాణిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపంజాణి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో స్థానిక ఎంపీపీ రెడ్డెప్ప పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ బాగా రెడ్డి, మాల మహానాడు జిల్లా ప్రచార కార్యదర్శి తిప్పయ్య,రాయలసీమ జోన్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, మరియు మండల కార్యదర్శి చంద్ర, రెడ్డప్ప, జై భీమ్ యువజన సంఘం మండల అధ్యక్షులు అమర్ నారాయణ, మండల యూత్ ప్రెసిడెంట్ వెంకటేష్, బాబు నాగరాజు, తిరువల్లప్ప, రెడ్డప్ప, రేణు, రంగన్న, సంఘ సభ్యులు పాల్గొన్నారు. పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ వర్ధంతిని, జయంతిని ఎంతో ఘనంగా జరుపుకోవడం జరుగుతున్నా వర్ధంతులు మరియు జయంతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు ప్రకటించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.



### కమిషన్‌ల కోసం కక్కుర్తి పడి...

# స్వామివారి భక్తులకు నాసిరకమైన భోజనం అందించకండి

**– చిత్తూరు టీడీపీ నాయకుల డిమాండ్**

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:**
ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూధర్మిక క్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తులకు వరప్రదయినిగా, ఉన్న ఉచిత అన్న ప్రసాద కార్యక్రమంలో అత్యంత నాసిరక వస్తువులు కొనుగోలు చేయడం వలన అన్నదానంలో భోజనాలు నాసిరకంగా ఉన్నాయి. కాసులకు కక్కుర్తి పడి ఈ కార్యక్రమాన్ని నిర్వీర్యం చేశారని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ధ్వజమెత్తారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చేటువంటి పేద భక్తులే కాకుండా, అందరూ కూడా దీనిని మహాప్రసాదంగా భావించి భోంచేస్తుంటారు. కేవలం కమిషన్లకు కక్కుర్తి పడి నాసిరకమైనటువంటి బియ్యము, కందిపప్పు, నూనె, ఇతర వస్తువులు కొనుగోలు చేసి భక్తులకి రాసి రకమైనటువంటి భోజనాన్ని వడ్డించడం విడ్డూరం. మీ ధన దాహానికి అడ్డు అదుపు లేకుండా పోతున్నది. మీ యొక్క ధన దాహానికి పేద భక్తులు తినేటటువంటి ఆహారాన్ని కూడా వదలకుండా దోచుకోవడం క్రూరమైన చర్య. స్వామి నిలయాన్ని వ్యాపార కేంద్రంగా ఆదాయం వనరుగాగా మార్చేసింది జగన్ సర్కార్ వెంకటేశ్వర స్వామిని అందరివాడుగా! కాకుండా కొందరివాడు గా



చేసేశారు. దీన్ని ప్రశ్నించినటువంటి భక్తులు పైన దురుసుగా ప్రవర్తించడం, దీని వెనకాల కుట్ర దాగి ఉందని నిందలు మోపటం, విచారకరం. ఉద్దేశ పూర్వకంగానే ఈ విధంగా టీటీడీ పైన విమర్శలు చేస్తున్నారు అని చేతులు దులుపుకోవడం అత్యంత దురదృష్టకరం. సామాన్య భక్తులు లేవదీసినటువంటి అంశా ల నుంచి గుణపాఠం నేర్చుకుంటాం! మళ్ళీ ఇటువంటి తప్పులు జరగకుండా జాగ్రత్త పడతాం.. కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాం అని చెప్పకుండా... భక్తులపైన ఎదురుదాడి చేయటం విడ్డూరంగా ఉంది. భోజనాలు బాగుంటే సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు, కేవలం ఇటువంటి రాద్ధాంతం చేయడానికి వస్తారా అని సూటిగా ప్రశ్నిస్తున్నాం? లడ్డు ప్రసాదాల యొక్క నాణ్యత కూడా రోజురోజుకీ దిగజారిపోతున్నది. ముఖ్యంగా డబ్బున్న వారికి ,ధనవంతులకి, కల్యాణ లడ్డులు, వడలు, జిలేబీలు, గదులు దగ్గరికే తీసుకోబోయిస్తున్నారు. కానీ పేద భక్తుడికి కల్యాణ లడ్డు ఒక్కటి ,కనీసం వడ ఒకటి, కూడా అందుబాటులోకి ఇవ్వడం లేదు. ఏదైనా ప్రశ్నిస్తే టీటీడీ ఈవో ధర్మారెడ్డి, ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి, దీనిపైన డిబేట్లకు రండి! చర్చలకు రండి! అని సవాళు విడ్డూరంగా ఉంది! మాకు సవాళ్లు! డిబేట్లు కన్నా భక్తుల శ్రేయస్సు ముఖ్యం. మాపైన సవాళ్లు! డిబేట్లు! చర్చలకి పిలవడాలు మానేసి... భక్తులకు నాణ్యమైన భోజనం పెట్టడంపై దృష్టి పెట్టాలని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. గత 30 సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమం జరుగుతుంది, కానీ ఎప్పుడూ కూడా ఎటువంటి ఫిర్యాదులు రాలేదు. భక్తులనుండి నిరసన వ్యక్తం కాలేదు. కానీ ఈరోజు అన్న ప్రసాదంలో నాసిరకమైనటువంటి వస్తువులు వాడడం వలనే అన్న ప్రసాదం యొక్క నాణ్యత పూర్తిగా లోపించింది. ఇప్పటికైనా మీ యొక్క కాసుల కక్కుర్తిని పక్కనపెట్టి ,భక్తులకు నాణ్యమైన అన్న ప్రసాదం పెట్టాలని తెలుగుదేశం పార్టీగా డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా టిడిపి నాయకులు మెసాక్‌లు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు సాధించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

**- జిల్లా టిడిపి కార్యాలయంలో అంబేద్కర్‌కి ఘన నివాళి**

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:**
జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించింది బాబా సాహెబ్ అంబేద్కర్ యొక్క ఆశయాలను సాధించడం కోసమే అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క ఆశయాలను సాధించడం తెలుగుదేశం పార్టీ యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. దళితుల పక్షపాతి ఎన్టీఆర్ మరియు చంద్రబాబు నాయుడు అన్నారు. దళితుల సంక్షేమం కోసం అనేకమైనటువంటి పథకాలు అమలు చేసి, దళితున్ని స్పీకర్లు చేసిన ఘనత దేశంలోనే మొట్టమొదటిసారిగా ఎస్సీ కమిషన్‌ను ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తొంగులోకి తొక్కి, రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలోనే దళితుల పైన ఎక్కువగా అత్యాచారాలు, హత్యలు, దాడులు, అవమానాలు, శిరో ముండనాలు జరుగుతున్న రాష్ట్రంగా ఆంధ్ర చరిత్రకు ఎక్కడం చాలా దురదృష్టకరమైన విషయం అని అన్నారు. కేవలం 120 రోజుల్లో మళ్ళీ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని పునరుద్ధరించే కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్‌కి నివాళి అర్పించిన వారిలో శాసనమండలి మాజీ సభ్యులు దొరబాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్స్ అధ్యక్షుడు మేశక్ , చిత్తూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు శికర్ బాబు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజా ,రాజశేఖర్ , కుప్పన్ ,మదన్ , రమేష్, బాలకృష్ణ, కందస్వామి, మాజీ కార్పొరేటర్ అర్జున్, కుమార్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.



## బకాయి పన్నులపై దృష్టి సారించండి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**
నగరపాలక సంస్థకు రావలసిన పన్ను బాకాయలపై దృష్టి సారించి, పెండింగ్ లోని బకాయిలను వసూలు చేయాలని నగరపాలక సంస్థ కమిషన్ అ ధి. కా ం ు ల న ు ఆదేశించారు. పెండింగ్ బకాయిలపై బుధవారం కమిషనర్ కార్పొరేషన్ అధికారులతో ప్రత్యేక న్ వ వా ఎ ే శ ం నిర్వహించారు. పన్నుల వసూళ్ళ విషయంలో అలసత్వం వద్దని, ఇంటి పన్నులు 26 కోట్లు, నీటి కుళాయి పన్నులు 9 కోట్లు, భూగర్భ డ్రైనేజి పన్నులు 4 కోట్లు వరకు వసూలు కావల్సి వుందని, రెవెన్యూ అధికారులు పన్నుల బాకాయిల వసూళ్ళపై దృష్టి సారించాలన్నారు. పన్నులు లేకుండా ఏ భవనం వుండరాదని, నగరంలో అన్ని భవనాలను, ఖాళీ స్థలాలను పూర్తి స్థాయిలో పరిశీలించాలన్నారు. నీటి కుళాయి కనెక్షన్ల పన్నులు చెల్లించకపోతే, కనెక్షన్ తొలగిస్తామని బకాయిలదారులకు తెలియజేయాలన్నారు. పన్నుల బకాయి వసూళ్ళ విషయంలో సచివాలయ అడ్మిన్లు, అమ్నెటీ, ప్లానింగ్ సెక్రటరీలతో ఏర్పాటు చేసిన టీమ్ ద్వారా పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, కె.ఎల్.వర్మ, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సూపర్డెంట్లు పాల్గొన్నారు.



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న నగరపాలక సంస్థ కమిషనర్ హరిత

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం,
రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా
దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి
ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత
హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత
సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

# అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అరుణాదేవి



**రేణిగుంట మేజర్ న్యూస్:**

భారతదేశానికి రాజ్యాంగాన్ని సృష్టించిన సృష్టికర్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి రేణిగుంట మండలం తూకివాకం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన వైఎస్ఆర్సీపీ నాయకురాలు అరుణాదేవి.

# ఆదమరిస్తే అంతే సంగతి...

## ఆసుపత్రికి వెళ్ళలసిందే.

**రేణిగుంట మేజర్ న్యూస్:**



గడిచిన ముడు రోజులుగా కురిసిన మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో భారీగా కురిసిన వర్షాలకు రోడ్లమీద వర్షపు నీరు నిలిచింది. ఆ మార్గంలో వాహనాలు రాకపోకలు సాగించే క్రమంలో రేణిగుంట పాత చెక్పోస్ట్ సమీపంలోని ప్రముఖ బ్యాంక్ ఎదురుగా రోడ్డు మధ్యలో భారీ గుంత ఏర్పడింది. ఆ గుంత కాస్త పెద్దదిగా మారి ప్రమాదకరంగా మారింది. ద్విచక్ర వాహనదారులు కార్లు, ఆటోలు ఆది మరచి ఆ రోడ్లలో ప్రయాణిస్తే భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు తక్షణం స్పందించి ఆ రోడ్డుపై ఉన్న గుంతకు మరమ్మతులు చేపట్టి వాహనదారులకు రక్షణ కల్పించాలని వాహన దారులు స్థానికులు కోరుతున్నారు.

## ఈ క్రాప్ బుకింగ్ త్వరతగితన పూర్తి చేయండి



**గంగవరం మేజర్ న్యూస్**
**డిసెంబర్ 06**

ఈ క్రాప్ బుకింగ్ త్వర తగితన పూర్తిచేయాలని జిల్లా వ్యవసాయ అధికారి జె మురళీకృష్ణ పేర్కొన్నారు. రైతులు ఖరీఫ్ సీజన్లో వేరుశనగ, కంది లాంటి పంటలు పండించ డంలో రైతులు పూర్తిగా నష్టం వాటిల్లిందని ,అందుకుగాను గంగవరం మండలంను కరువు మండలం గా ప్రకటించడం జరిగింది. అందులో భాగంగానే పంటల పరిశీలించడానికి జిల్లా వ్యవసాయ అధికారి జె మురళీకృష్ణ బుధవారం మండలంలోని కొత్తపల్లి,జీడుమాకులపల్లె గ్రామాల్లో ఆయన పర్యటించి పంటల యొక్క పరిస్థితులను పరిశీలించి రైతులతో చర్చించడం జరిగింది. ఆయన ఆర్ బి కే సిబ్బందితో మాట్లాడుతూ రవి ఈక్రాప్ బుక్కింక్ త్వరతగితన పూర్తి చేయవలెనని, వేసిన ప్రతి పంటను నమోదు చేయాలని, ఎరువులు ఎప్పుడు అందుబాటులో ఉండేలా చూసుకోవాల న్నారు. అదేవిధంగా పంట నష్టం ఏమైనా ఉంటే వెంటనే తెలియ జేయగలరని ఆర్ బి కే సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ (పుంగనూరు) సి శివ కుమార్, మండల వ్యవసాయ అధికారి హేమలత, ఆర్ బి కే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముఖ్య ఉద్దేశ్యం

## జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్.**

అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం మని “వికసిత్ భారత్ సంకల్ప యాత్ర”చిత్తూరు జిల్లా ప్రత్యేక అధికారి పరిశీలకులు సచింద్ర కుమార్ పట్నాయక్ పేర్కొన్నారు.బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో “వికసిత్ భారత్ సంకల్పయాత్ర” కార్యక్రమ నిర్వహణ కు సంబంధించి సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులతో ప్రత్యేక అధికారి మరియు పరిశీలకు లు, జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులతో కలిసి జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహిం చారు.ఈ జిల్లా స్థాయి సమావేశంలో డి ఆర్ ఓ ఎన్.రాజశేఖర్,ఈ కార్యక్రమ నోడల్ అధికారి ప్రభాకర్ రెడ్డి, సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి పరిశీలకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలు పేదలకు అందేలా అర్హులైన వారికి చేరేలా అధికారులు కృషి చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకే వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంను నిర్వహించడంజరుగుతున్నదనన్నారు.జిల్లా లో ఈ కార్యక్రమమును విజయ వంతంగా నిర్వహించాల న్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 697 పంచాయతీలలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పై అవగాహన కల్పించ డానికి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని పగడ్బందీగా విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకుని, అమలు చేయడం జరుగుతున్నదని ఇప్పటివరకు 100 పంచాయతీ లలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగానిర్వహించా మన్నారు. జిల్లా లో ఈ కార్యక్రమం నవంబర్ 27 నుండి ప్రారంభం అయినదని, ఈ కార్యక్రమ నిర్వహణకు జిల్లా స్థాయి లో నోడల్ అధికారిగా జెడ్పి సిఈఓ వ్యవహరిస్తున్నారని, జిల్లాకు 6 ప్రచార యాత్ర వాహనాలను కేటాయించడం జరిగిందని, ఒక్కో వాహనం ప్రతి రోజు రెండు పంచాయతీల్లో



**అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలియజేస్తున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు.**

డిజిటల్ స్క్రీన్ లో వీడియోల ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాల పై అవగాహన కల్పించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమ షెడ్యూల్ ప్రకారం ఎంపిడిఓ లు మండలాలలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తో సమన్వయం చేసుకుని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్, పిఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, దీన దయాళ్ అంత్యోదయ యోజన, పిఎం ఆవాస్ యోజన, పిఎం ఉజ్వల్ యోజన, పిఎం విశ్వకర్మ, పిఎం కిసాన్ సమ్మాన్, కిసాన్ క్రెడిట్ కార్డ్, పి ఎం పోషణ్ అభియాన్, జల్ జీవన మిషన్, స్వామిత్వ, జన ధన యోజన, జీవన జ్యోతి భీమా యోజన, సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పిఎం ప్రణామ్, నానో ఫెర్టి లైజర్ వంటి 17 సంక్షేమ పథకాలు పై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతున్నదని,ఈ పథకాల ద్వారా ఇంకనూ లబ్ధి పొందేందుకు అర్హులు ఉంటే వారిని గుర్తించి నమోదు చేసేందుకు ప్రత్యేక కౌంటర్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఆయుష్మాన్ భారత్ 0-పి ఎం జే ఏ వై - 25,592 కార్డులు, పి ఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన - బి పి ఎల్ కార్డ్స్ 4,99,288 కార్డులు, దీనదయల్ అంత్యోదయ యోజన కింద- 878 మంది యువతకు ఉద్యోగఅవకాశాలు కల్పించడం, పి ఎం అవాస్ యోజన ద్వారా 73,584 గృహాలు మంజూరు కాగా 44,447 నిర్మాణాలు పూర్తి చేయడం జరిగందని, పి ఎం ఉజ్వల యోజన ద్వారా 5,934 గ్యాస్ కనెక్షన్లు, పి ఎం కిసాన్ లో భాగంగా రైతు భరోసా ద్వారా 2,32,693 మంది రైతులకు రూ.886 కోట్లు లబ్ధి చేకూరిందని, ఈ ఆర్థిక సంవత్సరం 833 కిసాన్ క్రెడిట్ కార్డ్ లు మంజూరు చేయడం జరిగందని,జల్ జీవన్ మిషన్ కింద జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని 2024 జనవరి 25వ తేదీ లోపు పూర్తి చేస్తామని,

పి ఎం పోషణ అభియాన్ లో భాగంగా 2420 అంగన్వాడీ కేంద్రాల ద్వారా11,339 మంది గర్భిణీ స్త్రీలకు,10,964 మంది బాలింతలకు పోషకాహారం అందించడం జరిగిందని, స్వామిత్వ ద్వారా 42 గ్రామాలలో రీసర్వే చేయడం జరిగిందని, జన్ ధన్ యోజన ద్వారా 5,26,778 అకౌంట్. ఖాతాలను తెరవడం జరిగిందని,జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా 3,59,606 ఖాతాలు, సురక్ష బీమా యోజన ద్వారా 9,57,658 ఖాతాలు, అటల్ పెన్షన్ యోజన క్రింద 1,05,808 ఖాతాలు తెరవడం జరిగిందని, పి ఎం ప్రణాం ద్వారా 10,000 మట్టి స్యాంపుల్స్ తీసుకోవడం జరిగిందని, ఆర్బికే ల ద్వారా 1,882 లీటర్ ల నానో ఫెర్టిలైజర్ లు అందించడం జరిగిందని సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు పరిశీలకులకు వివరించారు.ఈ సమీక్ష సమావేశం లో డి ఆర్ డి ఏ హౌసింగ్,మెప్మా పి డి లు తులసి, పద్మనాభం, రాధమ్మ, సోషల్ వెల్ఫేర్ డిడి రాజ్యలక్ష్మీ, డి పి ఓ లక్ష్మీ, పంచాయతీ రాజ్ ఎస్ ఈ చంద్ర శేఖర్ రెడ్డి,డి ఎస్ ఓ శంకరన్, డి ఎల్ డి ఓ రవి కుమార్, ఎల్ డి ఎం హరీష్, జిఎం డిఐసి చంద్రశేఖర్, నెహ్రూ యువ కేంద్ర కొ ఆర్డినేటర్ ప్రదీప్ కుమార్, జిల్లా మైనారిటీ శాఖ.అధికారి చిన్నారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీ కృష్ణ, ఐసిడిఎస్ పిడి నాగ శైలజా, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రబ్బానీ భాష,డి పి ఆర్ సి కోఆర్డినేటర్ షణ్ముగం, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్వీ వైద్య కళాశాలలో సిపిఆర్ పై అవగాహన

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

ఎస్వి వైద్య కళాశాలలో బుధవారం కార్డియోపల్మనరి రెసుసైటేషన్ (సి.పి.ఆర్)పై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వారి ప్రోత్సాహంతో నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇన్ మెడికల్ సైన్సెస్ (ఎన్బీఈఎంఎస్) పిలుపు మేరకు అనస్థీషియా డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ కాలానుగుణంగా వచ్చే ఆహారపు అలవాట్ల మార్పు, మనచుట్టూ వుండే ఒత్తిడి వాతావరణం వలన ప్రస్తుతం వయస్సుతో సంబంధం లేకుండా గుండె పోట్లు వస్తున్నాయన్నారు. అలా వచ్చి నప్పుడు ఎలా సిపిఆర్ ద్వారా గుండె ఒత్తిడి నుంచి వ్యక్తిని ఆ పరిస్తితిలో బయట పడవేసే విధానాన్ని చాలా విపులంగా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రభు,వైస్ ప్రిన్స్పాల్ డాక్టర్ వెంకట్ (అడ్మినిస్ట్రేషన్),అనస్థీషియా హెచ్ఒడి డాక్టర్ రాధా,డాక్టర్ విజయ భాస్కర్, డాక్టర్ శ్రీనివాసరావు సూరిశెట్టి, డాక్టర్ శ్రీనివాస్ యాదవ్, డాక్టర్ మైధిలి,డాక్టర్ జ్ఞాపిక, డాక్టర్ రమేష్,పోస్ట్ గ్రాడ్యుయేట్స్ లు, వైద్యులు,వైద్య విద్యార్థులు, నర్సింగ్ కళాశాల విద్యార్థిని,విద్యార్థులు,పారామెడికల్ విద్యార్థులు,ఎస్వి వైద్య కళాశాల సిబ్బంది,పిఆర్ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.

